# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్చుదాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

గురువారం /28.03.2024


# బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన నీతా అంబానీ



తెలంగాణవీణ,హైదరాబాద్

ఐపీఎల్ మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు వచ్చిన రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భార్య నీతా అంబానీ రాత్రి బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 15 నిమిషాల పాటు ఆలయంలో ఉన్న నీతా అంబానీ.. అద్దాల మండపాన్ని దర్శించుకున్నారు.అంతకుముందు ఆమెకు ఆలయ ఈఓ కుంట నాగరాజు, ఛైర్మన్ కొత్తపల్లి సాయిబాబాగౌడ్ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నీతా అంబానీకి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఇక ముంబై ఫ్రాంచైజీ యజమాని అయిన నీతా అంబానీ హైదరాబాద్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఎప్పుడు మ్యాచ్ ఆడినా ఆమె తప్పనిసరిగా అమ్మవారిని దర్శించుకుంటారు.

# జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

తెలంగాణవీణ,హైదరాబాద్



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమాలో ఉన్న ఆయనను కలిసిన రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో వంద ఎకరాల్లో నిర్మించనున్న నూతన హైకోర్టుకు సంబంధించి ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నట్లు తెలిసింది.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో వంద ఎకరాల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు నిర్మాణ పనులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ ఎస్వీ భట్టి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో 32 జిల్లా కోర్టులకు ఈ–సేవా కేంద్రాలను ఆన్‌లైన్ ద్వారా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రారంభించారు.

# తెలంగాణ లో మహిళా ఆఫీసర్లను సతాయించేవారిపై ఎంక్వైరీ

* సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన నిఘా అధికారులు
* సెక్రటేరియట్, కమిషనరేట్లలో ఫోకస్.. జిల్లాల్లోనూ దృష్టి
* సెక్రటేరియట్ లో మహిళా ఐఏఎస్ ను వేధించిన ప్రిన్సిపల్ సెక్రటరీ?
* సీఎం దృష్టికి తీసుకెళ్లిన సీఎంఓ
* ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా చూడాలని సీఎం ఆదేశాలు.



తెలంగాణవీణ,మహబూబ్ నగర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఓటు హక్కును వినియోగించుకున్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి





* జనగామ ఏసీపీ దామోదర్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ చర్యలు...
* ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఆదేశాలు...
* ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా ఓ పార్టీ కార్యక్రమాంలో పాల్గొన్న ఏసీపీ...
* ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్న ఈసీ..


# వైసీపీ తీర్థం పుచ్చుకున్న తండ్రీ తనయుడు...

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో



పలువురు టీడీపీ నేతలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆళ్లగడ్డ నైట్ హాల్ట్ వద్ద వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అఖిలభారత బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ, పలువురు యువనేతలు సీఎం చేతుల మీదుగా వైయస్ఆర్ సీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..




* మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..
* బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్ లో ఇద్దరు పోలీసు అధికారులను విచారిస్తున్న పోలీసులు..
* నిన్న రాత్రి ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..
* ప్రణీత్ రావు తో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్న దర్యాప్తు బృందం..
* బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ గేట్లు క్లోజ్ చేసిన పోలీసులు...

# హీరో నవీన్ పోలిశెట్టికి తప్పిన ప్రమాదం..

తెలంగాణవీణ,హైదరాబాద్



'జాతిరత్నాలు' ఫేమ్ నవీన్ పోలిశెట్టికి అమెరికాలో యాక్సిడెంట్ అయినట్టు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నవీన్ అమెరికాలో ఉన్నారు. అమెరికా వీధుల్లో బైక్ పై వెళ్తున్న సమయంలో స్కిడ్ అయి ఆయన కింద పడిపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నవీన్ చేతికి ఫ్రాక్చర్ అయిందని చెపుతున్నారు. గాయం తీవ్రత కొంచెం ఎక్కువగా ఉండటంలో రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొంత కాలం పాటు షూటింగులకు నవీన్ దూరంగా ఉండబోతున్నారు. మరోవైపు ఈ వార్తపై నవీన్ లేదా ఆయన టీమ్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హౌస్ అరెస్ట్

తెలంగాణవీణ,హైదరాబాద్



బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం సాయంత్రం చెంగిచెర్లకు వెళతానని ఆయన ప్రకటించారు. అయితే అక్కడకు వెళ్లనిచ్చేది లేదంటూ పోలీసులు అతనిని హౌస్ అరెస్ట్ చేశారు. హోలీ పండుగ నాడు చెంగిచెర్లలో హిందువులపై ఓ వర్గం దాడి చేసింది. ఈ దాడిలో గిరిజన మహిళలు, యువకులు గాయపడ్డారు. గాయపడ్డ వారిని పరామర్శించేందుకు వెళ్తానని రాజాసింగ్ చెప్పడంతో పోలీసులు అతనికి అనుమతివ్వలేదు.ఈ ఘటనలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు. దాడికి గురైన వారిపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. చెంగిచెర్లకు వెళ్లి బాధితులను పరామర్శిస్తామంటే పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేయడం ఏమిటి? అని నిలదీశారు. ఎనిమిదో నిజాం కేసీఆర్ హయాంలో... ఇప్పుడు రేవంత్ రెడ్డి హయాంలో కూడా హిందువులపై దాడి జరుగుతోందని మండిపడ్డారు. హిందువులపై అకారణంగా దాడి చేస్తేఊరుకునేది లేదన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్లనీయరా? అని నిలదీశారు. గాయపడిన మహిళలకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామన్నారు.